# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-1 తేదిః 10.9.2014.

ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్లతో తెలంగాణ స్టేట్ డ్రింకింగ్ వాటర్ గ్రిడ్ **(TSDWG )** పై అవగాహన సదస్సు జరిగింది. ఈ పథకం అమలుకు సంబంధించి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అధికారులతో చర్చా గోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కొన్ని నిర్ణయాలను తీసుకున్నారు.

- దాదాపు రూ.20 నుండి 25 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో తెలంగాణ స్టేట్ డ్రింకింగ్ వాటర్ గ్రిడ్ **(TSDWG )** అమలు చేయాలి.
- 3-4 ఏళ్లలో ప్రతి ఇంటికి మంచినీరు అందించడం. తెలంగాణ స్టేట్ డ్రింకింగ్ వాటర్ గ్రిడ్ **(TSDWG )** లక్ష్యం.
- తెలంగాణ స్టేట్ డ్రింకింగ్ వాటర్ గ్రిడ్ **(TSDWG )** సర్వే పనుల నుండి మొదలుకొని నిర్వహణ వరకు అంతా ఆర్‌డబ్ల్యుఎస్ ఆధ్వర్యంలోనే జరుగుతుంది.
- ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్ల శక్తి సామర్ధ్యాలు, చిత్తశుద్ధి, నిబద్ధతపై తనకు పూర్తి నమ్మకం వుందని, ఈ ప్రాజెక్టును విజయవంతంగా నిర్వహిస్తారని విశ్వసిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- ఆర్‌డబ్ల్యుఎస్‌లో 250 ఏ.ఇ. పోస్టులతో పాటు 535 ఖాళీలున్నాయి. వీటన్నిటిని వెంటనే భర్తీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పదోన్నతుల ద్వారా ఖాళీల భర్తీకి ప్రాధాన్యం ఇవ్వాలి.

- నియోజకవర్గానికి ఒక డి.ఇ, మండలానికి ఒక ఏ.ఇ, ఇద్దరు వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఒక పంపు మెకానిక్ ఖచ్చితంగా వుండాలి. ఆర్‌డబ్ల్యుఎస్ డివిజన్ల సంఖ్య పెరగాలి. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి.
- అధికారులకు వాహన సౌకర్యం కల్పించాలి. వాహన సౌకర్య అందని అధికారులకు ఫిక్స్‌డ్ ట్రావెల్ అలవెన్సు (FTA) నెలవారి చెల్లించాలి.
- తెలంగాణ స్టేట్ డ్రింకింగ్ వాటర్ గ్రిడ్ **(TSDWG)** నిర్వహణలో భాగంగా విద్యుత్ సంబంధ వ్యవహారాలు చూసేందుకు ఆర్‌డబ్లుఎస్‌లోనే ప్రత్యేకంగా విద్యుత్ విభాగాన్ని ఏర్పాటు చేయాలి.
- ప్రస్తుత నీటి సరఫరాకు అంతరాయ కలుగకుండానే తెలంగాణ స్టేట్ డ్రింకింగ్ వాటర్ గ్రిడ్ **(TSDWG)** పనులు జరగాలి.
- ప్రస్తుతం అందుబాటులో వున్న నీటి వనరులతో పాటు అవసరమున్న చోట కొత్తగా డ్రింకింగ్ వాటర్ డ్యామ్‌లు కట్టుకోవాలి.
- ఆర్‌డబ్ల్యుఎస్‌కు స్వంత భవనాలు నిర్మించుకోవాలి. ఇతర శాఖలతో సమన్వయం కోసం ప్రత్యేకంగా ఒక అధికారిని నియమించుకోవాలి.
- తెలంగాణ స్టేట్ డ్రింకింగ్ వాటర్ గ్రిడ్ **(TSDWG)** పై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు త్వరలో శిక్షణా కార్యక్రమం.
- తెలంగాణ స్టేట్ డ్రింకింగ్ వాటర్ గ్రిడ్ **(TSDWG)** సర్వే కోసం ఇతర శాఖల ఇంజనీర్ల సేవలను కూడా కొద్ది రోజులపాటు వినియోగించుకోవాలి.

- ఈ బడ్జెట్‌లోనే  తెలంగాణ స్టేట్ డ్రింకింగ్ వాటర్ గ్రిడ్ **(TSDWG )** కు నిధుల కేటాయింపు.
- తెలంగాణ స్టేట్ డ్రింకింగ్ వాటర్ గ్రిడ్ **(TSDWG )** సర్వే కోసం అవసరమైన పరికరాలను వెంటనే కొనుగోలు చేయాలి. ప్రస్తుతం వున్న నీటి వనరులు, పైపులైన్ తదితర అంశాలపై వెంటనే నివేదిక సమర్పించాలి.

<u>విరాళం</u>

టిఎస్ గ్రిడ్ కోసం కరీంనగర్ జిల్లాకు చెందిన ఆర్‌డబ్ల్యుఎస్ జియాలిజిస్టు కరణం ప్రసన్న సకల జనుల సమ్మె కాలంలో ప్రభుత్వం చెల్లించిన 42 రోజుల వేతనాన్ని విరాళంగా ప్రకటించారు.  ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు ఒక రోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించారు.

---

సిపిఆర్ఓ టూ సిఎం